www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

సంపుటి : 13 | సంచిక :345 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 4 బుధవారం, మార్చి 2026 | పేజీలు : 4+ | ₹3

Volume : 13 | Issue : 345 | Rangareddy | Editor : Yela.Purushotham | 4 Tuesday, MARCH 2026 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# తీవ్రస్థాయికి యుద్ధం..



- గల్ఫ్ దేశాలపై వందలాది క్షిపణులు, డ్రోన్‌లతో ఇరాన్ దాడి
- ఇరాన్ నూతన రక్షణ మంత్రి మృతి

## పశ్చిమాసియా ఉద్రిక్తత.. 8మంది దేశాధినేతలకు మోదీ ఫోన్

### దూసుకెళుతున్న ఇజ్రాయెల్ ఆర్మీ


**హైదరాబాద్, నగరనిజం:**పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటి వరకూ తమ ప్రాంతాలను నుండే శత్రు దేశంలోకి దాడి చేసిన ఇజ్రాయెల్ ఇప్పుడు గ్రౌండ్ లెవల్లో తమ దేశ ఆర్మీని రంగంలోకి దించుతున్నట్లు తెలుస్తోంది. లెబనాన్‌పై పదాతిదళాల ఆపరేషన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గ్రౌండ్ ఆపరేషన్ వివరాలను ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ ధృవీకరించారు. దీంతో ఇజ్రాయెల్ సైన్యం హిజ్బుల్లా టార్గెట్‌గా దక్షిణ లెబనాన్‌లోకి దూసుకెళుతున్నాయి. దీంతో యుద్ధం మరింత తీవ్రంగా మారే అవకాశం ఉంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం కీలక ప్రకటన చేశారు. ఇప్పటి వరకు అమెరికా కేవలం కంబాట్ దాడులే చేసిందని అవసరమైతే అమెరికా సైన్యాన్ని ఇరాన్‌కు పంపిస్తాం. ప్రత్యక్ష యుద్ధం చేస్తామని హెచ్చరించారు. ఇరాన్‌పై మండిపడ్డారు. ఇరాన్ ప్రతి సారి అబద్ధం చెబుతోంది. ఇరాన్ దగ్గర అమెరికాను టార్గెట్ చేసే మిసైల్ వ్యవస్థ ఉంది. ఇరాన్ నాయకత్వం లొంగిపోయేందుకు సిద్ధంగా ఉంది. ఇరాన్‌లో ఆపరేషన్ ఫ్యూరీ కొనసాగుతుంది. అణ్వాయుధాల తయారీని ఇరాన్ ఆపడం లేదు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండటం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమన్నారు. ఇరాన్ సుప్రీం ఖమేని మరణంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఇరాన్‌కు చెందిన మొత్తం యుద్ధ నౌకల్ని ధ్వంసం చేశామన్నారు. ఆ దేశంపై మరిన్ని దాడులు జరుపుతామని తెలిపారు. ఇదివరకే అమెరికా ఇరాన్ నావికాదళాన్ని తుడిచిపెట్టిందని ఇక ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను నాశనం చేస్తామని తెలిపారు. అయితే ఇరాన్ క్షిపణి కేంద్రాలను భూగర్భంలో కొండల మధ్య దాచిందని వాటిని ఛేధించడం అమెరికా,ఇజ్రాయెల్ సైన్యాలకు పెనుసవాల్‌గా మారిందన్నారు. అయితే ఇరాన్ సైతం తీవ్రమైన ప్రతి దాడులు చేస్తోంది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా విరుచుకపడుతుంది. దశాబ్ద కాలంగా ఇరాన్ చమురు వ్యాపారానికి ఈ బ్యాంక్ ప్రధాన మార్గంగా ఉంది. అమెరికా ఎన్ని ఆంక్షలు విధించినా, ఇరాన్ తన చమురును చైనాకు విక్రయించి నిధులు పొందేలా ఈ బ్యాంక్ సహకరిస్తోంది. ఇలా కొనుగోలు చేసిన చమురును మలేసియా నుంచి కొన్నట్లు చూపిస్తూ చైనా తమ దేశంలోకి రవాణా చేస్తోంది. ఈ వ్యవహారం మొత్తం డాలర్లలో కాకుండా చైనా యువాన్లలో జరగడం వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థకు చిక్కే అవకాశం లేదు. తద్వారా ఇరాన్ డాలర్ ఆంక్షలను తప్పించుకుంటుండగా, ఇటు చైనా చౌకగా చమురును దక్కించుకుంటోంది. దీంతోపాటు అమెరికా ఆంక్షల నుంచి ఇరాన్ ను కాపాడటం ద్వారా ఆ ప్రాంతంలో అమెరికా ఆధిపత్యాన్ని తగ్గించాలని చైనా భావిస్తోంది.

### ఎలా కారణమైందంటే..?

పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ చైనా ప్రదర్శిస్తున్న వ్యూహాత్మక మౌనం వెనుక ఒక బలమైన ఆర్థిక కారణం ఉందని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే బీజింగ్‌లోని 'బ్యాంక్ ఆఫ్ కున్లన్'. చైనా ప్రభుత్వ రంగ సంస్థ అయిన 'చైనా నేషనల్ పెట్రోలియం కార్పొరేషన్' (సీఎన్ పీసీ) కింద ఇది పనిచేస్తుంది. ఇరాన్‌పై అమెరికా దాడులు చేసినప్పటికీ చైనా పెద్దగా స్పందించకపోవడానికి కారణం ఈ బ్యాంకింగ్ వ్యవస్థేనని వార్తా కథనాలు పేర్కొంటున్నాయి.

# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వింతవింత రాజకీయ చేష్టలకు పాల్పడుతోంది

## బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్




**హైదరాబాద్ మార్చ్ 3 (నగరనిజం న్యూస్ );**గత మూడు నాలుగు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వింతవింత రాజకీయ చేష్టలకు పాల్పడుతోంది. అధికారంలోకి వచ్చి 26 నెలలు కావొస్తున్నా, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో మాత్రం పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ విమర్శించారు. మంగళ వారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్నప్పుడు, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు సహా అన్ని హామీలు అమలు చేస్తామని గొప్పగా ప్రకటించారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారు. ప్రజలు ఇప్పుడు "ఎందుకు కాంగ్రెస్‌కు ఓటేశామా?" అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మూసీ పునరుజ్జీవం పేరుతో, గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరిట ప్రజల భూములపై కాంగ్రెస్ ప్రభుత్వం కన్నేసింది. మూసీ, ఈసా నదులు కలిసే ప్రాంతానికి సమీపంలో ఉన్న ప్రైవేట్ వ్యక్తుల భూములను అగ్గువ ధరలకు స్వాధీనం చేసుకుని కాంట్రాక్టర్లకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందన్నారు. తరతరాలుగా వారసత్వంగా వచ్చిన ఖరీదైన పట్టా భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తోందని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపాదిత గాంధీ సరోవర్‌కు దూరంగా ఉన్న భూములను కూడా కాజేసే ప్రయత్నం జరుగుతోంది మూసీ బఫర్ జోన్ విషయంలో ప్రభుత్వం ఇప్పుడు రకరకాల ప్రకటనలు చేస్తోంది. కానీ ఇదే ప్రాంతాల్లో గతంలో అధికారంలో ఉన్నప్పుడు అపార్ట్‌మెంట్లకు అనుమతులు ఇచ్చింది. ఇప్పుడు అన్ని పర్మిషన్లు ఉన్న పేదల ఇళ్లను కూల్చివేయడం అన్యాయం. కొందరు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ గారిని, రేవంత్ రెడ్డిని పోలుస్తూ చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.. యూపీలో బుల్డోజర్ చర్యలు ప్రభుత్వ భూములను ఆక్రమించినవారిపై, మాఫియా, క్రిమినల్ ఎలిమెంట్స్‌పై మాత్రమే జరుగుతున్నాయి. యోగి ఆదిత్యనాథ్ గారు ప్రజా హక్కులను కాపాడుతూ, నేరస్థులపై, ఇల్లీగల్ స్ట్రక్చర్స్‌పై మాత్రమే బుల్డోజర్లను ఉపయోగిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపైనే చర్యలు తీసుకుంటున్నారు. కానీ తెలంగాణలో మాత్రం లీగల్ నిర్మాణాలపైనా, పేదల ఇండ్లను కూల్చుతూ గడ్డపార ప్రభుత్వంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. కేరళలో ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ నుంచి గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్లు పంపాలంటూ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం దారుణం. తెలంగాణలో ప్రజలు ఆత్మహత్యలుడ కాంగ్రెస్ మాత్రం వసూళ్లు వైద్యం చేయించుకోలేక, రిటైర్మెంట్ డబ్బులు రాక, అప్పుల భారం తట్టుకోలేక ప్రజలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సీఎం "రూ.1000 కోట్లు" అంటున్నాడు. ఇంత దారుణం మరెక్కడాలేదు. సీఎం రేవంత్ రెడ్డి "రాహుల్ గాంధీని ప్రధాని చేస్తామని మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. కాబట్టి రేవంత్ ఆశ నెరవేరదనే విషయం గుర్తుంచుకోవాలి. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోంది. కేవలం కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉంది. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దిగజారింది. ప్రస్తుతం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పరిమితమై ఉంది. కర్ణాటకలో కిస్సా కుర్సీకా అనే మాదిరిగా సీఎం, డిప్యూటీ సీఎం మధ్య కుర్చీ కొట్లాట జరుగుతోంది. అధికార పోరు, అంతర్గత విభేదాలు బహిరంగంగానే కనిపిస్తున్నాయి. ఇటు తెలంగాణలో ఖమ్మం బ్యాచ్, మరోవైపు నల్లగొండ బ్యాచ్ రేవంత్ రెడ్డి సీటుకు ఎసరు పెట్టి ఎప్పుడు సీఎం అవుదామనే ఎదురుచూస్తున్నరు. ఇలా కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ప్రధాని దేశ ప్రజలలో గొప్ప విశ్వాసాన్ని పొందారు. ప్రపంచ దేశాలు కూడా ఆయనను స్ట్రాంగ్ లీడర్‌గా చూస్తున్నాయి. దేశంలో సుపరిపాలన, అభివృద్ధి, భద్రత అందించడం ఆయనకే సాధ్యమైంది. ఈ క్రమంలో వరుసగా మూడుసార్లు ప్రధానమంత్రి అయ్యారు. మోదీ ప్రభుత్వంలో దేశం అభివృద్ధిలో దూసుకెళ్తోంది. అందుకే 2047 వరకు దేశ ప్రజల విశ్వాసంతో ప్రధానమంత్రి పదవి బలంగా కొనసాగుతుంది. 2047 వరకు ప్రధానమంత్రి సీటు ఖాళీ లేదు. కాని సీఎం రేవంత్ రెడ్డి ఒక విషయం స్పష్టంగా గుర్తుంచుకోవాలి.. వైఫల్యాలతో, ఫెయిల్యూర్ పాలనతో, గడ్డపార పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నందుకు ప్రజలు తగిన సమాధానం చెప్పే రోజు దూరంలో లేదు. 2028లో మార్పు ఖాయం. భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుంది. బీజేపీ అభ్యర్థే తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారు. రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనకు వచ్చి ప్రజలడ

# ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు

- మూడు వారాల్లోగా ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు



హైదరాబాద్ మార్చ్ 3 (నగరనిజం న్యూస్ );: ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు తుది తీర్పు ఇచ్చింది. మూడు వారాల్లోగా ఎన్నిక ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి మంగళవారం తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కౌన్సిలర్లు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా తమ మద్దతు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని వెల్లడించింది.మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరగాల్సిన సమయంలో 19వ కార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆకుల యాదగిరి కనిపించకుండా పోయాడు. దీంతో తన తండ్రిని ప్రత్యర్థి పార్టీ నేతలు కిడ్నాప్ చేశారంటూ యాదగిరి కుమారుడు హైకోర్టులు హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు.ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియపై స్టే విధించింది. మంగళవారం ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను మూడు వారాల్లోపు పూర్తి చేయాలని తుది తీర్పును వెలువరించింది .

# కచ్చితంగా మూసీని, తెలంగాణ వనరులను పరిరక్షించుకుంటాం

- నర్సింగిలో మూసీ నదిని ఆక్రమించి నిర్మిస్తోన్న భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ పై చర్యలు చేపట్టాలి
- స్థానికులతో ఆందోళన చేపట్టిన తెలంగాణ

### జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్ మార్చ్ 3 (నగరనిజం న్యూస్ );**నర్సింగిలో మూసీ నదిని ఆక్రమించి నిర్మిస్తోన్న భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ పై చర్యలు చేపట్టాలని కోరుతూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్థానికులతో ఆందోళన చేపట్టారు.గాంధీ సరోవర్ ప్రాజెక్టులో భాగంగా ప్రజల నివాసాలు తొలగిస్తామని చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, పేదల ఇండ్లు కూల్చేసే హైడ్రాకు ఈ అక్రమ వెంచర్ కనిపించడం లేదా అని నినాదాలు చేసారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మూసీ నదిలోనే భారీ అంతస్తుల భవనాలను కడుతుంటే హైడ్రాకు కనబడటం లేదు. కానీ కుత్బుల్లాపూర్ లో పేదల ఇళ్లను కూల్చేశారు. ఖమ్మంలోని వెలుగుమట్లలో పేదల ఇళ్లను అక్రమంగా కూల్చేశారు. మూసీలో కూడా పేదవాళ్ల ఎంతో మంది ఇళ్లను కూల్చేశారు. కానీ మూసీ లో కడుతున్న ఈ బిల్డింగ్ మాత్రం హైడ్రా రంగనాథ్ కు , ప్రభుత్వానికి కనబడటం లేదా అని ప్రశ్నించారు..రంగనాథ్ గారికి ఫోన్ చేస్తే కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఉన్నానని చెప్పారు. ఆయన బుల్డోజర్లు తెచ్చే వరకు కూడా మేమంతా ఇక్కడే ఉంటాం. జనం బాటలో భాగంగా చెరువులు, నదులు అక్రమించి కట్టిన బిల్డింగ్ ల గురించి మనం కంప్లైంట్స్ ఇచ్చాం. కానీ ఇప్పటి వరకు ఒక్కరిపై కూడా చర్యలు తీసుకోలేదు. అదే ఖమ్మంలోని వెలుగుమట్లలో 600 మంది పేదల ఇళ్లు కూల్చేశారు.. త్వరలోనే అక్కడకు వెళ్తామన్నారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు పేరుతో సిటీలోని మధు రిడ్జ్ అపార్ట్ మెంట్ వాళ్లను కూడా ఇబ్బంది పెడుతున్నారు. ఎంతో మంది మధ్య తరగతి వాళ్లు కష్టపడి అక్కడ అపార్ట్ మెంట్లు కొనుక్కున్నారు. దాదాపు 20 ఏళ్ల క్రితం కట్టిన ఆ అపార్ట్ మెంట్ వాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. కానీ ఇక్కడ ఇప్పుడిప్పుడే కడుతున్న, ఎవరికీ నష్టం లేని బిల్డింగ్ ను మాత్రం ఆపటం లేదు. మాకు ప్రైవేట్ వాళ్లతో ఎలాంటి పంచాయితీ లేదు. ప్రభుత్వంతోనే మా పంచాయితీ. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ బిల్డింగ్ ల నిర్మాణానికి పర్మిషన్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆరు నెలల పాటు ఈ నిర్మాణాలను ఆపారు. కానీ ఆ తర్వాత ఆమ్యామ్యాలు తీసుకొని మళ్లీ నిర్మాణాలకు పర్మిషన్ ఇచ్చారు. న్యాయం అందరికీ ఒకే విధంగా ఉండాలన్నదే మా పోరాటం. కచ్చితంగా మూసీని, తెలంగాణ వనరులను పరిరక్షించుకుంటామని కవిత పేర్కొన్నారు.

# బాలిక ఆత్మహత్య ఘటన కలకలం



**నగర నిజం న్యూస్ , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జవహర్ నగర్, తేదీ: 3 మార్చి 2026:**జవహర్ నగర్ పరిధిలో ఓ బాలిక ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం, టి. నవనీత అనే మహిళకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె పవిత్ర (8 సంవత్సరాలు), చిన్న కుమార్తె ఆరాధ్య (7 నెలలు). భర్తతో ఉన్న వైవాహిక విభేదాల కారణంగా నవనీత భర్త నుండి వేరుగా నివసిస్తూ, జీవనోపాధి కోసం గృహ సేవకురాలిగా పనిచేస్తోంది.పవిత్ర గత 10 రోజులుగా పాఠశాలకు వెళ్లకుండా ఇంటిలోనే ఉంటోందని కుటుంబ సభ్యులు తెలిపారు. 02 మార్చి 2026న సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో పవిత్ర ఇంటిలో ఆడుకుంటూ ఉండగా, నవనీత తన నెల జీతం తీసుకోవడానికి సమీపంలోని ఇంటికి వెళ్లింది. సుమారు 7 గంటల సమయంలో తిరిగి వచ్చి చూడగా, ఇంటి పైకప్పులో ఉన్న రాడుకు చీర కట్టి దానితో మెడకు ఉరి వేసుకుని ఊయల నుంచి వేలాడుతూ కనిపించింది.వెంటనే బాలికను కిందకు దించి కాప్రాలోని లైఫ్‌లైన్ హాస్పిటల్‌కు తరలించగా, విధుల్లో ఉన్న వైద్యుడు ఆమె అప్పటికే మృతిచెందినట్లు ప్రకటించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బాలిక ఆత్మహత్యకు గల కారణాలపై అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం

● కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు




**మహేశ్వరం మార్చి 03, (నగరనిజం)** :పని ఉందని చెప్పి బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు మండలం మురళి నగర్ తండాకు చెందిన మూడవత్ భాస్కర్ (35) తుక్కుగూడలో టిఫిన్ సెంటర్ నడుపుకుంటూ ఉండేవారు. ఈనెల రెండో తారీఖున రాత్రి 8 గంటల సమయంలో టిఫిన్ సెంటర్ నుండి పని ఉందని తన అన్నకు చెప్పి మళ్ళీ వస్తానని వెళ్ళాడు. తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు బంధువుల ఇళ్లలో వెతికిన సమాచారం లేకపోవడంతో పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అంగరంగ వైభవంగా హోలీ సంబరాలు





**మహేశ్వరం మార్చి 03, (నగరనిజం)** : మహేశ్వరం మండల పరిధితోపాటు మండల కేంద్రంలో ఘనంగా హోలీ పండుగ సంబరాలు కొనసాగాయి మహేశ్వరం మండల కేంద్రంలో సర్పంచ్ మునగపాటి నవీన్ తో పాటు పార్టీలకతీతంగా తాజా మాజీ ప్రజాప్రతినిధులు హోలీ సంబరాల్లో పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు సల్లుకొని ఘనంగా హోలీ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ హోలీ పండుగ హిందువుల పవిత్రమైన పండుగ అన్నారు. ఉరుకుల పరుగుల జీవితంలో ఇతర వ్యక్తులతో ఆనందంగా ఆడుకోవడానికి అవకాశం కల్పించే సాంస్కృతిక వేడుక హోలీ పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం తాజా మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో బిజెపి ఘనంగా హోలీ సంబరాలు



**హైదరాబాద్ మార్చ్ 3 (నగరనిజం న్యూస్ );**ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో యువతతో కలిసి బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు గారు హోలీని ఘనంగా జరుపుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో సానుకూల చైతన్యాన్ని, సామూహిక భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.కాగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రంగులు పూసుకుని నాయకులు, రాష్ట్ర అధికారులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఐక్యత, స్నేహభావం, సామరస్యాన్ని ప్రతిబింబించేలా వేడుకలను జరుపుకున్నారు.

# విద్యా కమిషన్‌లోని అసంబద్ధ సిఫారసులను తొలగించాలి





● నాగర్ కర్నూల్ జిల్లా టీచర్ల జేపీసీ డిమాండ్

**నాగర్ కర్నూల్ మార్చ్ 3 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** జిల్లాలోని టీచర్స్ జేఏసీ, తెలంగాణ విద్యా కమిషన్ సమర్పించిన విధాన పత్రంలో ఉన్న అసంబద్ధ సిఫారసులను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేసింది. కమిషన్‌కు చైర్మన్‌గా వ్యవహరించిన ఆకునూరి మురళి ఆధ్వర్యంలో రూపొందించిన ప్రతిపాదనల్లో కొన్ని అంశాలు ప్రభుత్వ విధానానికి ఉపయోగకరంగా ఉన్నప్పటికీ, అనేక సూచనలు ఆచరణ సాధ్యం కానివిగా ఉన్నాయని తీవ్రంగా ఆక్షేపించారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో జేఏసీ చైర్మన్ డి. సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జిల్లాలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. కమిషన్ ప్రతిపాదించిన విధానాలపై విస్తృతంగా చర్చించారు. ప్రధాన అభ్యంతరాలు తెలిపారు. మండలాన్ని యూనిట్‌గా తీసుకుని ఒక్క మండలంలో 3 లేదా 4 పాఠశాలలే ఉండాలనే ప్రతిపాదన గ్రామీణ విద్యార్థులకు విద్యను దూరం చేసే చర్యగా అభిప్రాయపడ్డారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని 45% నుంచి 75%కు పెంచే ప్రతిపాదన విద్యార్థులపై మానసిక ఒత్తిడిని పెంచి, డ్రాప్‌అవుట్‌లు పెరిగే ప్రమాదం ఉందన్నారు. ఉపాధ్యాయ శిక్షణకు సంబంధించిన కొన్ని సూచనలు జాతీయస్థాయి (ఎన్‌సిటిఈ) నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. వివిధ ప్రవేశ పరీక్షలను రదు చేయడం కార్పొరేట్ విద్యా వ్యవస్థలకు ఊతమిచ్చే చర్యగా అభివర్ణించారు. ఒకే క్యాంపస్‌లో 1500 మందికి పైగా విద్యార్థులతో పాఠశాలలు నిర్వహించడం ఆచరణ సాధ్యం కాదన్నారు. ఉపాధ్యాయులను ఐదు సంవత్సరాల కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించి, ఆ తర్వాత పనితీరు ఆధారంగా కొనసాగింపు ఇవ్వాలనే ప్రతిపాదన అన్యాయమని విమర్శించారు. ఉపాధ్యాయుల వేతనాలు అధికమని తగ్గించాలని సూచించడం అసహేతుకమని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దు చేయాలనే ప్రతిపాదన తీవ్ర అన్యాయం అవుతుందని ముక్తకంఠంతో వ్యతిరేకించారు. విద్యా కమిషన్‌లోని పలు సిఫారసులు విద్యారంగాన్ని ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా ఉన్నాయని ఆరోపిస్తూ...అసంబద్ధ సిఫారసులను తొలగించి తెలంగాణ ప్రజల, విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా విధానాలను పునర్విమర్శించాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు డాక్టర్ శ్రీధర్ శర్మ, బి.ఇ. విజయ్ కుమార్, బి. రాజారెడ్డి, గుడిపల్లి నిరంజన్, లక్ష్మణ్ నాయక్, సిహెచ్ వెంకట్, పచ్చిపాల సుబ్బయ్య, కూరాకుల ఆంజనేయులు, టి. రమేష్, కొంగరి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో హోలీ సంబరాల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు





**వలిగొండ మార్చి ( నగర నిజం )** యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి పట్టణం హోలీ రంగులతో కళకళలాడింది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు కార్యకర్తలతో కలిసి హోలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణంలోని వాడవాడలా కార్యకర్తలతో కలిసి రంగులు జల్లుకుంటూ, బ్యాండ్ మేళాల మధ్య నృత్యాలు చేస్తూ ఎమ్మెల్యే గారు సందడి చేశారు. బైక్ ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు ప్రత్యక్షంగా హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. రంగుల హరివిల్లుల మధ్య పట్టణం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఎంతో గొప్పవి. ప్రతి పండుగకు ఒక ప్రత్యేక పరమార్థం ఉంది. హోలీ అనేది అన్ని రంగుల సమ్మేళనం మాత్రమే కాదు, హృదయాల కలయిక కూడా. సామరస్యం, సోదరభావం, ఆనందం నిండిన ఈ పండుగను అందరూ సుఖ శాంతులతో జరుపుకోవాలి" అని ఆకాంక్షించారు. పట్టణ ప్రజలతో కలిసి కేరింతలు కొడుతూ, ఉత్సాహంగా హోలీ వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే గారి పాల్గొనడం స్థానిక కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. భువనగిరిలో హోలీ సంబరాలు ఘనంగా, హర్షోల్లాసంగా కొనసాగాయి.



# సురంగల్ మున్సిపాలిటీలో ఉత్సాహంగా హోలీ వేడుకలు చిన్నారుల సందడి



**మొయినాబాద్, 03 మార్చి (నగర నిజం):** సురంగల్ మున్సిపాలిటీ పరిధిలో హోలీ పండుగను చిన్నారులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. గ్రామ వీధుల్లో రంగులు చల్లుకుంటూ, ఒకరిపై ఒకరు రంగులు వేసుకుంటూ చిన్నారులు ఉల్లాసంగా ఆడిపాడారు. సాంప్రదాయబద్ధంగా హోలీ పండుగను జరుపుకుంటూ పిల్లలు హ్యాపీ హోలీ అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. రంగుల సందడితో వీధులు కళకళలాడాయి. స్థానికులు కూడా చిన్నారుల ఆనందాన్ని ఆస్వాదిస్తూ పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెద్దల పర్యవేక్షణలో వేడుకలు ప్రశాంతంగా సాగాయి. రంగుల పండుగగా పేరుగాంచిన హోలీ సందర్భంగా సురంగల్ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.

# రాహుల్ గాంధీతో కీలక భేటీ

● సిద్దిపేట డిసిసి అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి




**మెదక్ బ్యూరో : నగర నిజం ::** తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన సమావేశం తెలంగాణ రాజకీయ వేదికపై కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన రాహుల్ గాంధీను సోమవారం సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న మానవీయ, ప్రజాకేంద్రిత విధానాలు, పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలు, భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై రాహుల్ గాంధీతో సుదీర్ఘంగా చర్చించారు. జిల్లాలో పార్టీకి పెరుగుతున్న ఆదరణ, ప్రజల మద్దతు గురించి వారు వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన వల్ల ప్రజల్లో విశ్వాసం గణనీయంగా పెరిగిందని, రానున్న రోజుల్లో మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఈ భేటీలో నేతలు స్పష్టం చేసినట్లు సమాచారం. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రజారంజక పాలన, విస్తృత సంక్షేమ పథకాల అమలు వల్ల రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో మరో ముఖ్య అంశంగా అతి చిన్న వయస్సులోనే సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన యువ నాయకురాలు ఆంక్షారెడ్డి నాయకత్వంపై రాహుల్ గాంధీ ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. యువతకు అవకాశాలు కల్పిస్తూ, పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా ఆమె చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. ఈ భేటీతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో కొత్త ఉత్సాహం నెలకొనగా, రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులకు ఇది సంకేతంగా మారిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# వేట్లపాలెం ఘటనకు కారణాలేమిటి?..సమగ్ర విచారణ జరిపించాలి

● ఐహెచ్‌ఆర్ ఏ ఆంధ్ర ప్రదేశ్ సివిల్ రైట్స్ చర్మెన్ కరణం తిరుపతి నాయుడు డిమాండ్



**అమరావతి మార్చ్ 3 (నగరనిజం న్యూస్ );**కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ భారీ విస్ఫోటనం ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధితులకు సరైనా న్యాయం చేయాలని ఐహెచ్‌ఆర్ ఏ ఆంధ్ర ప్రదేశ్ సివిల్ రైట్స్ చర్మెన్ కరణం తిరుపతి నాయుడు డిమాండ్ చేసారు. పేలుడు జరిగిన సమయంలో సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ 40 మంది పని చేస్తున్నట్లు తెలుస్తోందని, వివిధ రూపాల్లో 30 మంది చనిపోయారని, సంఘటన జరిగి 3 రోజులు గడుస్తున్నా మిగిలిన 10 మంది ఏమయ్యారనే ప్రశ్నకు ఇప్పటి వరకూ జవాబు దొరకపోవడం ఆందోళన కర విషయమన్నారు. శనివారం ఘటనా స్థలంలో 20 మం ది సజీవ దహనం కాగా.. చికిత్స పొందుతూ ఆదివారం ఇద్దరు మరణించారు. మరో ఏడు గురు కాకినాడ జీజీహెచ్లో చికిత్స పొందుతున్నారు. ఒకరు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ 30 మంది కాకుండా మిగిలిన 10 మంది ఏమయ్యారని ఆయన ప్రశ్నించారు. దీనిని నిర్ధారించాలంటే సీసీ కెమెరాల ఫుటేజే ఆధారం. ఆ దిశగా అధికారులు దర్యాప్తు చేస్తారో లేదో ప్రస్నార్ధకంగా మారిందన్నారు. నిబంధనల ప్రకారం ప్రతీ బాణసంచా తయారీ కేంద్రం. షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ఈ నిబంధన ప్రకారం సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు సమా చారం. తయారీ కేంద్రం యజమాని ఎక్కడున్నా సీసీ కెమెరాల్లోని దృశ్యాలు ఆయన సెల్ఫోన్లో రికార్డవుతాయి. ఈ ప్రమాదంలో సీసీ కెమెరాలు పూర్తిగా కాలిపోయినా.. సెల్ఫోన్లో నిక్షిప్తమైన వీడియో దృశ్యాలు లభించే అవకాశం ఉంది. ఈ రికార్డులను పరిశీలిస్తే తొలుత విస్ఫోటనం ఎక్కడ జరిగింది.. ఎక్కడి నుంచి, ఏవిధంగా మంటలు చెలరేగాయి.. ఆ సమయంలో అక్కడ ఎంత మంది పని చేస్తున్నారనే అంశాలపై స్పష్టత వస్తుందన్నారు. సూర్య శ్రీ ఫైర్ వర్క్స్ లైసెన్స్ అడబాల అర్జున్ పేరిట ఉంది. దీని నిర్వహణలో అర్జున్ తో పాటు ఆయన సోదరుడు నాని, తండ్రి శ్రీనివాసరావు కూడా పాలుపంచుకుంటున్నారని, ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు మరణించగా... అర్జున్, నానిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తండ్రి మరణించిన నేపథ్యంలో వారికి నోటీసు ఇచ్చి విడి చిపెట్టామని పోలీసులు చెబుతుండగా.. ఆది అవాస్తవమని, తండ్రికి తలకొరివి పెట్టేందుకు కూడా వారిని అనుమతించలేదని కుటుంబ సభ్యులు చెబు తున్నారు. మరోవైపు అన్నదమ్ములిద్దరినీ అదుపు లోకి తీసుకున్న పోలీసులు వారి నుంచి ఏ సమాచారం రాబట్టారనే విషయాన్ని ఇప్పటివరకూ గోప్యంగానే ఉంచారని, బాద్యులను తప్పించడానికి రాష్ట్ర హోం మంత్రి యత్నిస్తున్నారని తిరుపతి నాయుడు ఆరోపించారు.

నగరనిజం

4 బుధవారం, మార్చి 2026

# మహిళల సాధికారతే సమాజ ప్రగతికి పునాది





- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి
- నాగోల్ డివిజన్ పీ.ఎం.ఆర్ కన్వెన్షన్ హాల్
- జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ మరియు

**నుకాల పద్మారెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో**

ఎల్బీనగర్, మార్చి 3 (నగర నిజం) తెలంగాణ ప్రగతిశీల మహిళా సమ్మేళనం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో మహిళల గౌరవార్థం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జయచంద్ర రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ మరియు నుకాల పద్మారెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్ పరిధిలోని పీ.ఎం.ఆర్. కన్వెన్షన్ హాల్లో జరిగిన తెలంగాణ ప్రగతిశీల మహిళా సమ్మేళనంలో నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సతీమణి కమల సుధీర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంటు భారస అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలకు రక్షణ, పోషణ, సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కుటుంబ స్థాయిలోనే ఆడపిల్లల పట్ల సానుకూల దృక్పథం పెంపొందించాలని సూచించారు. డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ పేర్కొన్నట్లుగా మహిళల పురోగతే సమాజ పురోగతికి కొలమానం అని ఆయన గుర్తుచేశారు. ప్రతి విద్యార్థి తన తల్లిని స్ఫూర్తిగా తీసుకోవాలని, అమ్మకు మించిన ఆదర్శ వ్యక్తి మరొకరు లేరని అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను ఘనంగా సన్మానించారు. సీనియర్ మహిళా నాయకురాళ్లు, డివిజన్ మహిళా అధ్యక్షురాళ్లు, కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళల ఐక్యత, సాధికారతకు ఈ వేడుకలు వేదికగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు నూకల పద్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకురాలు రంగేశ్వరి, పల్లా శిల్పా రెడ్డి, పావని రెడ్డి, తాటిమర్తి దీపికా రెడ్డి, గంగసాని త్రివేణి, చెలమల్ల లావణ్య రెడ్డి, పద్మ మహేశ్వర రెడ్డి, మోతే కవితా రెడ్డి, జక్క గీతారెడ్డి, పోరెడ్డి కవిత రెడ్డి, చాడ అనిత రెడ్డి, నూకల ప్రణీత రెడ్డి, కోదూరు దుర్గ భవాని రెడ్డి, కొమ్మిడి శోభారెడ్డి, మందడి జ్యోతి రెడ్డి, బండ విజయ రెడ్డి, భారతి రెడ్డి, మేరెడ్డి ప్రసునారెడ్డి, గంటు దివ్య రెడ్డి, మల్లు మంగా రెడ్డి, తుమ్మ సంధ్య రెడ్డి, దాసరి శ్రీలత రెడ్డి, రాజేశ్వరి రెడ్డి, రజిత రెడ్డి, హయత్ నగర్ మహిళా బీఆర్ఎస్ నాయకురాలు మల్లీశ్వరి రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మనాయక్, కొత్తపేట బీఆర్ఎస్ నాయకురాలు విజయ గౌడ్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు అంజలి గౌడ్, మరియు తదితర నాయకులు, నాయకురాలు, మహిళా మణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






# అంగన్వాడీల సమస్యలపై తక్షణమే అధికారిక జి.ఓ విడుదల చేయాలి

- ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధంరెడ్డి శివ శంకర్ రెడ్డి డిమాండ్



**విజయవాడ మార్చ్ 3 (నగరనిజం న్యూస్ );**అంగన్వాడీ సిబ్బందికి న్యాయం చేయాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది .విజయవాడలో మీడియా సమావేశం లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధంరెడ్డి శివ శంకర్ రెడ్డి, స్టేట్ జనరల్ సెక్రటరీ జాలాది చంద్రనంద్ తో కలిసి మాట్లాడారు.రాష్ట్రంలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తున్న సమయంలో, వారి డిమాండ్లు నెరవేరకముందే ప్రభుత్వం పత్రికల్లో ప్రచారం చేయించి ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేయడాన్ని వారు తీవ్రంగా తప్పుబట్టారు. వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, సర్వీస్ బెనిఫిట్స్‌పై ఇప్పటివరకు ఎటువంటి అధికారిక జి.ఓ లేదా గెజిట్ నోటిఫికేషన్ విడుదల కాలేదు. అయినా సమస్యలు పరిష్కరించామన్నట్టుగా ప్రచారం చేయడం ప్రజలను, అంగన్వాడీలను తప్పుదోవ పట్టించడమేనని ఆయన దుయ్య బట్టారు.అంగన్వాడీ సిబ్బంది గర్భిణీ స్త్రీలు, బాలింతల పర్యవేక్షణ, చిన్నారులకు పోషకాహార పంపిణీ, ప్రీ-స్కూల్ విద్య, ఇంటింటి సర్వేలు, డేటా నిర్వహణ, ఆరోగ్య & టీకా కార్యక్రమాల సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఎన్నికల విధులు, విపత్తుల సమయంలో సేవలు ఇంత విస్తృతమైన సేవలు అందిస్తున్నప్పటికీ, వారి వేతనాలు తక్కువ స్థాయిలో ఉండటం అన్యాయమన్నారు. మాటల ప్రచారం కాదు అధికారిక ఉత్తర్వులు కావాలి.పత్రికల ప్రకటనలు కాదు భూమిపై అమలు కావాలని డిమాండ్ చేసారు.1. అంగన్వాడీ వర్కర్లకు ₹26,000 కనీస జీతం వెంటనే అమలు చేయాలి.2. అంగన్వాడీ హెల్పర్లకు ₹20,000 జీతం నిర్ధారించాలి.3. శాశ్వత ఉద్యోగ హోదా కల్పించాలి.4. పెన్షన్, ఈఎస్ఐ, మెడికల్ సదుపాయాలు కల్పించాలి.5. పదోన్నతులు, సర్వీస్ బెనిఫిట్స్ స్పష్టంగా ప్రకటించాలి.6. పై అంశాలన్నింటిపై తక్షణమే అధికారిక జి.ఓ విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

# హోలీ వేడుకల్లో ఎంఈవో



**రాయికల్ మార్చి 03 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో మంగళవారం జరిగిన హోలీ వేడుకల్లో ఎంఈవో శ్రీపతి రాఘవులు రంగులు పూసుకున్నారు. అందరు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, రాష్ట్ర కార్యదర్శి లక్కడి రాజరెడ్డి, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, అసోసియేట్ అధ్యక్షులు కడుకుంట్ల అభయ్ రాజ్, ఊసకోల రాము, కలవకోట కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రవిశంకర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





- కాలనీ అభివృద్ధికి కృషి చేస్తాము: అధ్యక్షుడు ఉబ్బ సురేష్, ప్రధాన కార్యదర్శి కందిబండ శంకర్
- కాలనీ వాసులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కమిటీ సభ్యులు

**కుంట్లూరు, 3,మార్చి (నగర నిజం) :** కుంట్లూర్ డివిజన్ పరిధిలోని రవిశంకర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు, కాలనీవాసులు మంగళవారం మీడియాకు తెలిపారు. కాలనీ అభివృద్ధి లక్ష్యంగా అందరి సమన్వయంతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. అనంతరం మీడియాతో అధ్యక్షుడు ఉబ్బ సురేష్ మాట్లాడుతూ... కాలనీవాసులకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నూతన అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కాలనీవాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే, కార్పొరేటర్, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో కాలనీని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తానని వెల్లడించారు. మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, వీధి దీపాలు, సీసీ రోడ్లు,తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. నూతన కార్యవర్గ సభ్యులుగా అధ్యక్షుడు ఉబ్బ సురేష్, ప్రధాన కార్యదర్శి కందిబండ శంకర్, ట్రెజరర్ మంత్రి ప్రభువు, ఉపాధ్యక్షులు కే. రామలింగారెడ్డి, పి.జంగారెడ్డి, సంయుక్త కార్యదర్శులు టి.రవీందర్ రెడ్డి, వి. శివకుమార్, కే.ఓం ప్రకాష్, వ్యవస్థాపక కార్యదర్శులు వి. అంజన్ కుమార్, పి. కిరణ్ కుమార్, కే.నరసింహ, సాంస్కృతిక కార్యదర్శులు పి. రాజశేఖర్, ఎస్.పురుషోత్తం, ఎం.వంశీ, సలహాదారులు ఎం. అశోక్, ఎం.శ్రీనివాస్, జె. ప్రసాద్, జి.రామలింగయ్య, కార్యనిర్వాహక సభ్యులు టి. ఉపేందర్, ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఎండి.ఖదీర్, జి.శ్రీనివాస్, జి. అజయ్ కుమార్, కే.శ్రీనివాస్, ఎన్.నరేందర్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాలనీ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని నూతన కమిటీ పిలుపునిచ్చింది.

# వనస్థలిపురంలో శ్రీ పరాభవనామ సంవత్సరం పంచాంగ ఆవిష్కరణ



**ఎల్బీనగర్, మార్చి 3 (నగర నిజం):** వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో శ్రీ పరాభవనామ సంవత్సరం పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం భక్తి పూర్వకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి చేతుల మీదుగా పంచాంగాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవాలయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, పెల్లూరి సత్యనారాయణమూర్తి, సిహెచ్ మంగపతి రావు, భావన శ్రీనివాస్ తదితర పెద్దలు పాల్గొన్నారు. పరాభవనామ సంవత్సరం ప్రజలందరికీ శుభప్రదంగా ఉండాలని, సుఖశాంతులు నెలకొనాలని వారు ఆకాంక్షించారు. అనంతరం దేవాలయం తరఫున మరియు వనస్థలిపురం భక్త సమాజం తరఫున మొద్దు లచ్చి రెడ్డిని శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్ వి ఆర్ కె మూర్తి, సీతారామ శర్మ, తాతయ్య, పరమేష్, దుర్గా ప్రసాద్, మహంకాళి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆధ్యాత్మిక ఉత్సాహంతో సాగిన ఈ కార్యక్రమం భక్తుల్లో నూతన సంవత్సరంపై ఆశావాదాన్ని పెంచింది.



# మెదక్‌లో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

- డి.ఇ.ఓ చేతుల మీదుగా ఘనంగా విడుదల

**మెదక్, మార్చి 2: నగర నిజం :**

మెదక్ జిల్లా కేంద్రంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను డి.ఇ.ఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు గౌతమి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే అసోసియేషన్ జిల్లా బాధ్యులు టి. శ్రీనివాస్, వెంకటేష్, ఎన్. శ్రీనివాస్, వీరప్ప, చైతన్య, స్వప్న, సువార్త, అరవింద్, నవీన్, వినోద్ తదితరులు



హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు విద్యా రంగ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు.

